यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, కె.కె.ఎస కాంప్లెక్స్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/ 233227

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తులను అధీకృత అధికారివారే స్వాధీనం చేసుకోవటమైనది. ... "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే" "ఉన్నది ఉన్నట్లుగానే స్థితిలో" "ఏమున్నదో అదేనా" పద్ధతిలో విక్రయించబడుచున్నది. ... 28.03.2023 తేదీన ఎమ్‌ఎస్‌టీసీ M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ఆన్‌లైన్‌లో ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

దుబచర్ల బ్రాంచ్, ఫోన్ నెం. : 08818-271232

1. ఋణగ్రహీత(లు), కో-ఆప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ మాజేటి నాగ శ్రీనివాసరావు, తండ్రి : మాజేటి సత్యనారాయణ, డోర్ నెం.7-120, గొల్లగూడెం గ్రామం, ఉంగుటూరు మండలం, ప.గో.జిల్లా-534112. 2. శ్రీ లంకా వీర వెంకట సుబ్రహ్మణ్యం, తండ్రి : సీతా రామయ్య, ... బకాయి మొత్తం: రూ.10,26,805.96 పై. ... + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : ఆం.ప్ర-534406, ప.గో.జిల్లా, ఉంగుటూరు మండలం, గొల్లగూడెం గ్రామం, డి.నెం.7-120, ఆర్ ఎస్ నెం.791/2బి లో 114 చ.గ.ల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనము ... హద్దులు : ఉత్తరం : ... రోడ్డు, తూర్పు : ..., దక్షిణం : ..., పడమర : ... 29.6 అ.ల స్థలం.

రిజర్వు ధర : రూ.11,00,000/- | **ధరావత్తు (10%) : రూ.1,10,000/-**

ఆస్తి నెం.2 : ఆం.ప్ర-534406, ప.గో.జిల్లా, ఉంగుటూరు మండలం, గొల్లగూడెం గ్రామం, డి.నెం.7-120, ఆర్ ఎస్ నెం.791/2బి లో 75 చ.గ.ల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనము ... హద్దులు : [illegible]

రిజర్వు ధర : రూ.6,12,000/- | **ధరావత్తు (10%) : రూ.61,200/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.196811980050000 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుబచర్ల బ్రాంచ్. IFSC Code UBIN0819689

ఏలూరు మెయిన్ బ్రాంచ్, ఫోన్ నెం.: 08812-252038

2. ఋణగ్రహీత(లు), కో-ఆప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ ... [illegible]

రిజర్వు ధర : రూ.28,00,000/- | **ధరావత్తు (10%) : రూ.2,80,000/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.012311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు మెయిన్ బ్రాంచ్. IFSC Code UBIN0801232

జంగారెడ్డిగూడెం బ్రాంచ్, ఫోన్ నెం. : 08821-225235

3. [illegible]

రిజర్వు ధర : రూ.41,00,000/- | **ధరావత్తు (10%) : రూ.4,10,000/-**

4. [illegible]

రిజర్వు ధర : రూ. 12,15,000/- | **ధరావత్తు (10%) : రూ.1,21,500/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.025911980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0802590

కొవ్వూరు బ్రాంచ్, ఫోన్ నెం. : 08813-231508

5. [illegible]

రిజర్వు ధర : రూ.23,95,000/- | **ధరావత్తు (10%) : రూ.2,39,500/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.031811980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొవ్వూరు బ్రాంచ్. IFSC Code UBIN0803189

కొయ్యలగూడెం బ్రాంచ్, ఫోన్ నెం.: 08821-236265

6. [illegible]

రిజర్వు ధర : రూ.7,81,000/- | **ధరావత్తు (10%) : రూ.78,100/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.082411980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొయ్యలగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0808245

మెయిన్ బజారు బ్రాంచ్ - ఏలూరు, ఫోన్ నెం.: 08812-222426

7. ఋణగ్రహీత(లు), కో-ఆప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీమతి ... [illegible]

రిజర్వు ధర : రూ. 20,45,700/- | **ధరావత్తు (10%) : రూ.2,04,570/-**

8. [illegible]

రిజర్వు ధర : రూ. 29,75,000/- | **ధరావత్తు (10%) : రూ.2,97,500/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.124211980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బజారు బ్రాంచ్ - ఏలూరు, IFSC Code UBIN0812421

రామచంద్రరావు పేట బ్రాంచ్ - ఏలూరు, ఫోన్ నెం.: 08812-230608

9. ఋణగ్రహీత(లు), కో-ఆప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ ... [illegible]

రిజర్వు ధర : రూ.20,54,000/- | **ధరావత్తు (10%) : రూ.2,05,400/-**

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ.11,20,000/- | **ధరావత్తు (10%) : రూ.1,12,000/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.046811980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామచంద్రరావుపేట బ్రాంచ్ - ఏలూరు, IFSC Code UBIN0804681

నల్లజర్ల బ్రాంచ్, ఫోన్ నెం.: 08818-277779

10. [illegible]

రిజర్వు ధర : రూ. 15,30,000/- | **ధరావత్తు (10%) : రూ.1,53,000/-**

11. [illegible]

రిజర్వు ధర : రూ. 17,00,000/- | **ధరావత్తు (10%) : రూ.1,70,000/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.235111980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లజర్ల బ్రాంచ్. IFSC Code UBIN0823511

తాడేపల్లిగూడెం బ్రాంచ్, ఫోన్ నెం. : 08818-222906

12. [illegible]

రిజర్వు ధర : రూ.46,52,000/- | **ధరావత్తు (10%) : రూ.4,65,200/-**

13. [illegible]

రిజర్వు ధర : రూ.19,75,000/- | **ధరావత్తు (10%) : రూ.1,97,500/-**

14. [illegible]

రిజర్వు ధర : రూ.19,75,000/- | **ధరావత్తు (10%) : రూ.1,97,500/-**

15. [illegible]

రిజర్వు ధర : రూ.19,75,000/- | **ధరావత్తు (10%) : రూ.1,97,500/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.464701980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0546470

మార్కెట్ ఏరియా బ్రాంచ్ - తాడేపల్లిగూడెం, ఫోన్ నెం.: 08818-224468

16. [illegible]

రిజర్వు ధర : రూ. 7,50,000/- | **ధరావత్తు (10%) : రూ.75,000/-**

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ. 50,40,000/- | **ధరావత్తు (10%) : రూ.5,04,000/-**

17. [illegible]

రిజర్వు ధర : రూ.49,57,000/- | **ధరావత్తు (10%) : రూ.4,95,700/-**

18. [illegible]

రిజర్వు ధర : రూ. 11,20,000/- | **ధరావత్తు (10%) : రూ.1,12,000/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.235711980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్కెట్ ఏరియా బ్రాంచ్ - తాడేపల్లిగూడెం. IFSC Code UBIN0823571

ప్రగడవరం బ్రాంచ్, ఫోన్ నెం.: 08823-274221

19. [illegible]

రిజర్వు ధర : రూ. 53,10,000/- | **ధరావత్తు (10%) : రూ.5,31,000/-**

20. [illegible]

రిజర్వు ధర : రూ.16,20,000/- | **ధరావత్తు (10%) : రూ.1,62,000/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.041311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రగడవరం బ్రాంచ్. IFSC Code UBIN0804134

చింతలపూడి బ్రాంచ్, ఫోన్ నెం.: 08823-222242

21. [illegible]

రిజర్వు ధర : రూ. 18,00,000/- | **ధరావత్తు (10%) : రూ.1,80,000/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.007911980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చింతలపూడి బ్రాంచ్. IFSC Code UBIN0800791

తంగెళ్ళమూడి బ్రాంచ్, ఫోన్ నెం.: 08812-221167

22. [illegible]

రిజర్వు ధర : రూ.22,50,000/- | **ధరావత్తు (10%) : రూ.2,25000/-**

ధరావత్తు చెల్లించు ఖాతా నెం.217311980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తంగెళ్ళమూడి బ్రాంచ్, IFSC Code UBIN0821730

ఇ-వేలం తేది & సమయం : 28.03.2023 తేదీన మధ్యాహ్నం 2.00 గం.నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు

వేలం ముగిసే ముందు చివరి 10 ని. ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని.లకు పొడిగించబడుతుంది.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది & సమయము : తేది.27-03-2023, సాయంత్రం గం.4-00 ల వరకు

అత్యధిక బిడ్ మొత్తము పై బిడ్ పెంపుదల మొత్తము రూ.10,000/- అధికముగా ఉండవలెను. | బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై బాకీల్లో గల వివరములు : తెలిసినంత వరకు ఏమీలేవు

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరముల సవివరమైన నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. ... మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియచేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 08-03-2023, ప్రదేశం : ఏలూరు | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

ప్రపంచాన్ని నడిపించేది స్త్రీ సహనమే



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో డాక్టర్ జీఆర్‌కే శాస్త్రి తదితరులు

తాడేపల్లిగూడెం: సృష్టికి మూలం మహిళ అని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జీఆర్‌కే శాస్త్రి తెలిపారు. ఏపీ నిట్ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రాంగణంలో సెమినార్ హాలులో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనం అనంతరం శాస్త్రి మాట్లాడుతూ మనిషి జీవితాన్ని నిర్మించే పాత్ర ఒక్క మహిళకే ఉందన్నారు. గౌతమి పుత్ర శాతకర్ణి తన తల్లి పేరుతో రాజ్యపాలన చేశారని కొనియాడారు. స్త్రీ సహనమే ప్రపంచాన్ని నడిపిస్తుందని వివరించారు. డాక్టర్ జీబీ వీరేష్ కుమార్, నిట్ సూరత్కల్ (కర్ణాటక) అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రితాంజలి మాజ్జి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (వరంగల్) డాక్టర్ హేమలతలు ఆన్‌లైన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ ఎం.హైమావతి, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ బాబురావు, డాక్టర్ తలారి రేష్మా, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సుదర్శన్ దీప, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

కాళ్ల: కాళ్ల మండలం మోడీ గ్రామంలో ఏటిగట్టు వద్ద పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను స్థానిక పోలీసులు మంగళవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి కాళ్ల పోలీసులు బుధవారం రాత్రి అందించిన వివరాలు ప్రకారం.. మోడీ ప్రాంతంలో ఏటిగట్టు వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల నుంచి రూ76,280 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఆరుగురిపైనా కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నిత్యాన్నదానానికి విరాళం



దాత సూర్యనారాయణ దంపతులకు బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ ఏఈఓ

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు బుధవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడుకు చెందిన యనమదల సూర్యనారాయణ, పార్వతి దంపతులు ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేయగా, దాత దంపతులకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

ఆకివీడు: వేర్వేరు ప్రాంతాల్లో పేకాడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కే.రాజారెడ్డి చెప్పారు. స్థానిక శ్మశాన వాటిక ప్రాంతం సమీపంలోని ఖాళీ స్థలంలో పేకాడుతుండగా నలుగురిని అదుపులోకి తీసుకుని రూ.7,200, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మండలంలోని చెరుకుమిల్లిలోని కొత్తపేట ఖాళీ స్థలంలో పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.3,100, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అనిపే గంగాధరరావు ఆటోలో ప్రయాణికులతో ఉండి నుంచి భీమవరం వైపు వస్తుండగా నరసింపురం వచ్చే సరికి ఎదురుగా ద్విచక్ర వాహనదారుడు ఆటోను ఢీకొన్నాడు. ఆటో డ్రైవర్ గంగాధరరావు, ప్రయాణికులకు గాయాలు కావడంతో స్థానికులు స్పందించి భీమవరంలోని ఆస్పత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

వేలేరుపాడు: వేలేరుపాడు మండలంలోని రేపాకగొమ్ములో బుధవారం అర్ధరాత్రి పిడిగెల చందు అనే 18 ఏళ్ల యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన అతడిని వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఇక్కడి వైద్యులు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మల్చింగ్ సాగు.. లాభాలు బాగు

- ఉద్యాన పంటల్లో విస్తరిస్తున్న నూతన సాగు విధానం
- ఉమ్మడి జిల్లాల్లో 1000 ఎకరాల్లో సాగు
- ఆర్గానిక్ మల్చింగ్‌ను ప్రోత్సహిస్తున్న అధికారులు
- తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం



బొత్తప్పగూడెం సమీపంలో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న దృశ్యం



మల్చింగ్ సాగును పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు

బుట్టాయగూడెం: జిల్లాలో ఉద్యానవన పంటల సాగులో రైతులు నూతన విధానాన్ని అవలంభిస్తూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఉద్యానవన పంటల్లో నూతన విధానమైన మల్చింగ్ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ మల్చింగ్ సాగును ఏజెన్సీ మెట్టప్రాంతాల్లో రైతులు వివిధ రకాల పంటల్లో సాగు చేస్తున్నారు. నీటి ఎద్దడి అధిగమించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో రైతులు మల్చింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. సాగులో అనేక ప్రయోజనాలు ఉన్న మల్చింగ్ విధానాన్ని విదేశాల్లో ఎప్పటి నుంచో పాటిస్తున్నారు. ఈ విధానంలో కమతాల్లోనూ సాగు చేసుకోవచ్చు. ఉత్పత్తి వ్యయం తగ్గి సాగు లాభదాయకంగా ఉంటుంది. ఈ విధానంలో భూమిలోని తేమ పరిరక్షణ, కలుపు నివారణ, ఉద్యాన ఉత్పత్తుల నాణ్యత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో 1,000 ఎకరాల్లో మల్చింగ్ సాగు

జిల్లాలో సుమారు 1000 ఎకరాల్లో రైతులు మల్చింగ్ సాగు చేస్తున్నారు. పుచ్చ పాదులు, పామాయిల్ తోటలు, కొబ్బరి తోటలు, తీగజాతి కూరగాయలు, జామతోటలు, బొప్పాయి, తదితర పంటలను జిల్లాలో మల్చింగ్ సాగు విధానంలో రైతులు అవలంభిస్తున్నారు.

తక్కువ పెట్టుబడి.. ఎక్కువ ఆదాయం

మల్చింగ్ సాగు 2 విధాలుగా ఉంటుంది. ఒకటి ప్లాస్టిక్ మల్చింగ్, రెండవది ఆర్గానిక్ మల్చింగ్. ప్లాస్టిక్ మల్చింగ్‌లో ప్లాస్టిక్ షీట్‌ను ఏర్పాటు చేసి సేద్యం చేస్తారు. అలాగే ఆర్గానిక్ మల్చింగ్‌లో రైతులు సొంతంగా రంపపు పొట్టు, కొబ్బరి పొట్టు, పీచు, మొక్కల ఆకులు పొడిగా మర ఆడి మొక్కల మొదళ్లలో వేసి సాగు చేస్తారు. మల్చింగ్ సాగు ద్వారా నీటి వృథా అరికట్టవచ్చు. కలుపు నివారణ జరుగుతుంది. భూమి ఉష్ణోగ్రత నియంత్రణ, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా మొక్కకు చేరిన నీరు ఆవిరి కాకుండా ఆదా అవుతుంది. నీటి ఆదాతో విద్యుత్ ఖర్చు తగ్గుతుంది. డ్రిప్ నీటి ద్వారా ఎరువులు అందించడం ద్వారా ఎరువుల వినియోగం తగ్గుతుంది. వార్షిక పంటలకు, కూరగాయల పంటలకు మల్చింగ్ సాగు లాభదాయకం. ఉత్పత్తి వ్యయం గణనీయంగా తగ్గుతుంది.

మల్చింగ్ సాగు విధానం

రైతులు సాగు చేసే పొలంలో అవసరమైన పోషకాలు వేసి బెడ్‌లుగా తయారు చేయాలి. ఆ బెడ్‌లపై ప్లాస్టిక్ షీట్‌లను పరచాలి. వేసే పంటల వయసు ఆధారంగా షీట్‌ల మందాన్ని నిర్ధారించుకోవాలి. తక్కువ వ్యవధి గల కూరగాయలు, తదితర పంటలకు 20 నుంచి 25 మైక్రాన్‌ల మందం గల ప్లాస్టిక్ షీట్ వాడాలి. ద్వైవార్షిక పంటలకు 40 నుంచి 50 మైక్రాన్లు, కొబ్బరి, ఆయిల్‌పామ్, తదితర పంటలకు 50 నుంచి 100 మైక్రాన్‌ల షీట్‌లు వాడాలి. తీగజాతి పంటలకు 20 నుంచి 25 శాతం, పండ్ల తోటలు ప్రారంభ దశలో 40 నుంచి 50 శాతం, పండ్ల తోటల వంటి వాటికి 40 నుంచి 60 శాతం, కూరగాయలు, బొప్పాయి, అనాస వంటి పంటలకు 70 నుంచి 80 శాతం, నేల సోలరైజేషన్ కోసం 90 నుంచి 100 శాతం ప్లాస్టిక్ షీట్లను పరచాల్సి ఉంటుంది. ఈ పద్ధతిలో 80 శాతం నేల ప్లాస్టిక్ షీట్ కింద కప్పబడి ఉంటుంది. దీంతో ఉద్యానవన పంటలకు మల్చింగ్‌లో హెక్టారుకు సుమారు రూ.32 వేల వరకూ మాత్రమే ఖర్చయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ షీట్‌లు ఏడాది తర్వాత మళ్లీ మార్చుకోవాలి. కొత్తగా బయో డిగ్రేడబుల్ విధానం కూడా అందుబాటులోకి రానుంది. దీని వల్ల ఆటోమేటిక్‌గా ప్లాస్టిక్ మట్టిలో కలిసిపోతుందని అధికారులు చెబుతున్నారు.

రూ.16 వేల సబ్సిడీ

మల్చింగ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి సుమారు రూ.16 వేల వరకూ ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. 2 ఎకరాల వరకూ గరిష్ట పరిమితి ఉంటుంది. సబ్సిడీకి ఎంపికైన రైతులకు శిక్షణ కూడా ఇస్తారు. మల్చింగ్‌లో లాభాలు, షీట్‌ల ఎంపిక, ఎంత పరిమాణంలో తీసుకోవాలి, వాటి గేజ్ తదితర విషయాల్లో రైతులకు శిక్షణలో తెలియజేస్తారు. అలాగే రైతులు వారి సొంత ఖర్చులతో మల్చింగ్ సాగు చేసుకోవచ్చు. ఫీల్డ్ అధికారి పరిశీలన అనంతరం ప్రభుత్వం నిర్ధేశించిన సబ్సిడీ రైతు ఖాతాలో నేరుగా జమ చేస్తారు. ఉద్యాన పంటలకు మాత్రమే సబ్సిడీ అందుతుంది. డీఎంసీ అనుమతులు పొందిన రైతులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారు.

జిల్లాలో 1,000 ఎకరాల్లో సాగు



“ జిల్లాలో 1,000 ఎకరాల్లో రైతులు మల్చింగ్ సాగు చేస్తున్నారు. మల్చింగ్ సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ధేశించింది. రైతులను ప్రోత్సహిస్తూ సబ్సిడీ కూడా ఇస్తున్నారు. మల్చింగ్ సాగు విధానంలో ఆదాయం ఎక్కువ. తక్కువ నీరు, తక్కువ ఎరువుల వినియోగంతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు.

–ఎ.దుర్గేష్, ఉద్యాన శాఖ ఏడీ, ఏలూరు

రైలు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి

భీమడోలు: భీమడోలు రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ గుర్తు తెలియని వ్యక్తి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రెండు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తిని ఆస్పత్రిలో చేర్పించారు. ఆ వ్యక్తికి సుమారు 35 నుంచి 40 ఏళ్లు ఉంటాయని రైల్వే పోలీసులు చెబుతున్నారు. ఆచూకీ తెలిస్తే సమాచారం అందించాలని, 8074055378కు ఫోన్ చేయాలని రైల్వే పోలీసులు కోరారు.

నేరప్రవృత్తితో జీవితం అంధకారం



మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న జడ్జి శ్రీసత్యాదేవి

సాక్షి, భీమవరం: సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో మాట్లాడడం వల్ల ఎక్కువగా యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని భీమవరం మూడో అదనపు జిల్లా జడ్జి పి.శ్రీసత్యాదేవి అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వీఎస్‌కే డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత నేర ప్రవృత్తిని కలిగి ఉంటే భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. అనంతరం ప్రపంచ మహిళాదినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రమణ, న్యాయవాదులు ఉమారాణి విజ్ఞాన దేవి, పి.రాధ, గాయత్రి, దివ్యశ్రీ పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే మహిళలకు భరోసా

పార్టీ కార్యాలయంలో ఉత్సాహంగా మహిళా దినోత్సవం



మహిళా దినోత్సవ వేడుకల్లో కేక్ కట్ చేస్తోన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాల, మేయర్ నూర్జహాన్, ఇడా ఛైర్‌పర్సన్ ఈశ్వరి, సాహిత్య అకాడమీ ఛైర్‌పర్సన్ శ్రీలక్ష్మి

ఏలూరు టౌన్: రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి పాటుపడుతూ.. మహిళా సాధికారతకు నిరంతరం శ్రమిస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే మహిళలకు భరోసా కలిగిందని వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాల పద్మ అన్నారు. ఏలూరు ఆర్‌ఆర్‌పేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా ఛైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్‌పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా సతీమణి ఝాన్సీ హాజరయ్యారు. ఏలూరు నగర మహిళా అధ్యక్షురాలు నున్న స్వాతిశ్రీదేవి మహిళా దినోత్సవ వేడుకలను నడిపించారు. తొలుత కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు మాజీ డిప్యూటీ మేయర్ గంపల బ్రహ్మవతి, మరికొందరు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాయిబాల పద్మ మాట్లాడుతూ.. జగనన్న మహిళల పురోభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్నారని తెలిపారు. కుటుంబం బాగుండాలంటే మహిళతోనే సాధ్యమనే విషయాన్ని తెలియజేస్తూ ప్రతీ పథకాన్ని మహిళలకే అందిస్తున్నారని గుర్తు చేశారు. అమ్మఒడి, ఇంటి స్థలం, ఇల్లు, చేయూత, ఆసరా, డ్వాక్రా రుణాలు తదితర పథకాలతో ఆర్థిక భరోసా కల్పిస్తూ సాధికారిత దిశగా నడిపిస్తున్నారని తెలిపారు.

మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ.. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా వాటా ఇస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. ఇడా ఛైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి మాట్లాడుతూ.. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా కేవలం మహిళల కోసమే అనేక పథకాలు అమలు చేస్తూ మహిళలు తమ కాళ్ళమీద నిలబడేలా చేస్తూ, కుటుంబాలను పోషించుకునే రీతిలో సీఎం జగనన్న అండగా నిలుస్తున్నారని తెలిపారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. ముఖ్యంగా రాజకీయ రంగంలో నేడు మహిళలు అగ్రభాగంలో నిలిచేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తోన్న కృషి అభినందనీయమన్నారు. మహిళల రక్షణకు దిశ యాప్, దిశ పోలీస్‌స్టేషన్లు, ప్రత్యేకంగా దిశ వాహనాలు, కోర్టులు ఇలా అనేక రకాలుగా రక్షణగా నిలుస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు నీతా జైన్, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, తుమరాడ స్రవంతి, పిల్లంగోళ్ళ శ్రీదేవి, ఇనపనూరి కేదారేశ్వరి, మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

- ప్రతిపక్షాల విషప్రచారాన్ని తిప్పికొట్టాలి
- వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నాని



ఆళ్ళనానితో పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు

ఏలూరు టౌన్: సమాజంలో పేదవర్గాల ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం, ఉండేందుకు గూడు, తినేందుకు తిండి అందించడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న పథకాలతో విప్లవాత్మక రీతిలో పాలన చేస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నాని అన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ ప్రతిపక్ష పార్టీల విషప్రచారాన్ని ధీటుగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. నూతనంగా నియమితులైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు బుధవారం ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఆళ్ళ నానిని కలిశారు. అనుబంధ విభాగాల అధ్యక్షులు పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని సూచించారు. గతంలో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఎంతో శ్రమించారని, మరోసారి 2024లో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా పనిచేయడం ద్వారా రెండు దశాబ్దాల పాటు ప్రజలకు సంక్షేమం అందించటం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాని మాట్లాడుతూ.. ఏలూరు జిల్లా వ్యాప్తంగా పల్లెపల్లెలోనూ వైఎస్సార్‌సీపీ మహావృక్షంలా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. నూతనంగా నియమితులైన పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రత్యేక కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్ళాలని, ప్రభుత్వం ప్రజలకు ఏం మంచి చేస్తుందో స్పష్టంగా వివరించాలని ఆయన చెప్పారు. 2019లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తోన్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజల మద్దతును కూడగట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లోని నాయకులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను సమన్వయం చేసుకుంటూ పార్టీని క్షేత్రస్థాయిలో బలంగా నిలబెట్టాలని ఆయన తెలిపారు. టీడీపీ, చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడుతూ నిజాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. సమావేశంలో నగర డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, పార్టీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, కోఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ పెదబాబు, బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తేరా ఆనంద్ ఉన్నారు.

ఉద్యాన వర్సిటీలో బంగ్లాదేశ్ బృందం



శిక్షణా కార్యక్రమంలో బంగ్లాదేశ్ బృందానికి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం: వెంకట్రామన్నగూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయంలో అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. 16వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయి. విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్.టి.జానకిరామ్ బంగ్లాదేశ్ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రణాళిక ఉప కార్యదర్శి ఫిరోజ్ మామూస్, ఢాకా అగ్రికల్చరల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ అబ్దుల్ ఫైజ్ మహ్మద్ జమాలుద్దీన్, బంగ్లాదేశ్ ప్రభుత్వ వాణిజ్య విభాగ అధికారి ఎం.షాబుద్దీన్‌లు పాల్గొన్నారు. మామూస్ మాట్లాడుతూ బంగ్లాదేశ్–ఇండియా అనుబంధం చాలా గొప్పదన్నారు. భారత్, బంగ్లాదేశ్ జాతీయ గీతాలు విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ రాయడం మన సంబంధాలను మరింత బలోపేతం చేసిందన్నారు. మహ్మద్ జమాలుద్దీన్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో దాదాపు 28 వేల మంది రైతులు ప్రతి సంవత్సరం సుమారు 33 వేల టన్నుల పువ్వులు పండిస్తున్నట్లు తెలిపారు. వాడిన పువ్వులను ప్రాసెసింగ్ చేసే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ ద్వారా మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే క్రమంలో ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంకు వచ్చామని తెలిపారు. ఉపకులపతి జానకిరామ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్, భారత్‌లో ఉండే వాతావరణ పరిస్థితులు విభిన్నమైన పూల సాగుకి అనుకూలం అన్నారు. ఈ రెండు దేశాలు కూడా పువ్వులను అత్యధికంగా వినియోగిస్తూ వాటిని వ్యర్థాలుగా కాలువలలో పారేస్తున్నారని తెలిపారు. వాడిన పువ్వులను ఆదాయ వనరులుగా మార్చుకోవడానికి డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం చేసిన ప్రయత్నం విజయవంతమైందని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానంతో చేసుకున్న ఒప్పందంతో వందలాది మంది గ్రామీణ మహిళలకు నెల నెలా ఆదాయం వస్తుందని తెలిపారు.

చేపల సాగు.. ధర బాగు

- మూడు నెలలుగా పెరుగుతున్న ధరలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



రూప్‌చంద్



తెల్ల చేపలు

గణపవరం: గత కొంతకాలంగా తీవ్ర ఒడిదుడుకులతో సాగుతున్న ఆక్వా సాగు జిల్లాలో క్రమంగా గాడిన పడుతుంది. మూడు నెలలుగా చేపల ధర క్రమంగా పెరుగుతుండటంతో ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గణపవరం, నిడమర్రు మండలాలలోని పలు గ్రామాలలో సుమారు 15 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా సాగు జరుగుతుంది. దీనిలో 50 శాతం చెరువులలో చేపల సాగు చేస్తున్నారు. ప్రధానంగా శీలావతి, కట్ల, రూప్‌చంద్, ఫంగస్, తిలాపీ, గడ్డిచేప, మోస్ తదితర రకాల చేపలు సాగుచేస్తున్నారు. ఎక్కువమంది శీలావతి, కట్ల, రూప్‌చంద్, ఫంగస్ రకాలను సాగుచేస్తున్నారు. ప్రస్తుతం శీలావతి, కట్ల రకాల చేపలు కిలో రూ.114కు కొనుగోలు చేస్తున్నారు. ఏడాది కాలంగా ఈ రకం చేపల ధర కిలో రూ.100 నుంచి రూ.102 వరకు మాత్రమే ఉండేది. మూడు నెలలుగా ధర పెరుగుతూ ప్రస్తుతం రూ.114కు చేరింది. చేపల టన్నేజి ఆధారంగా కిలోకన్నా ఎక్కువ సైజు ఉంటే రూ.116 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. ఇక రూప్‌చంద్ ఇటీవలి వరకూ కిలో నుంచి రూ.90 నుంచి రూ.95 వరకూ మాత్రమే కొనుగోలు చేయగా గత పదిరోజులుగా కిలో రూ.110వరకూ పెరగడంతో రైతులు పట్టుబడులు ముమ్మరం చేశారు. ఫంగస్ కిలో రూ.79 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది కాలం నుంచి చేప ధరలు దారుణంగా పడిపోవడంతో సాగు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది. అలాంటి పరిస్థితులలో రైతులు సాగు చేయాలా వద్దా అని సతమతమవుతుండగా చేప ధర పెరుగుతూ రైతుల్లో ఆనందాన్ని నింపింది.

ధర ఇలాగే కొనసాగాలి

“ నేను 25 ఎకరాలలో రూప్‌చంద్ సాగు చేస్తున్నాను, ఈ చేప ధరలు ఇటీవల దారుణంగా పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యాం. ఒక పక్క మేతలు, మందులు, నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. లీజు ధరలు ఎకరాకు రూ.లక్షపైనే ఉంది. ఇలాంటి పరిస్థితులలో ఏడాది కాలంగా చేపకు ధర లేక రైతులు నష్టపోయారు. చివరికి చాలా మంది రైతులు చెరువులను కూడా వదిలేశారు. గత రెండు వారాలుగా చేపల ధరలు పెరగడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించకుండా ఇలాగే కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

సంకు శ్రీనివాసరావు, ఆక్వా రైతు

ఎగుమతులు పెరుగుతున్నాయి

గత రెండు, మూడు నెలలుగా చేప ధరలు పెరగుతున్నాయి. వారం పది రోజుల నుంచి శీలావతి రకం కిలో రూ.115 వరకూ కొంటున్నారు. రూప్‌చంద్ ధర కూడా కిలో రూ.110 వరకూ పలుకుతుంది. ప్రస్తుతం సరకు తక్కువగా ఉండటంతో చేప ధర పెరిగింది. దీంతో రైతులు పట్టుబడులు ముమ్మరం చేశారు. అందువల్ల రోజువారీ ఎగుమతులు కూడా దాదాపు రెట్టింపు అయ్యాయి. ఫిష్ ఆంధ్రా షాపులలో కూడా చేపల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వ్యాపారులకు, రైతులకు కూడా ఫిష్ ఆంధ్రా షాపులలో మంచి ధర దక్కుతుంది.

తిరుపతయ్య, ఫిషరీస్ ఏడీ

అగ్ని ప్రమాద బాధితులకు సాయం



కన్నాయిగుట్టలో ఆర్థిక సాయం అందిస్తున్న మల్లిపూడి దేవసహాయం, వైఎస్సార్‌సీపీ నేతలు

వేలేరుపాడు: వేలేరుపాడు మండలంలోని కన్నాయిగుట్ట గ్రామంలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులకు దాతలు ఆపన్న హస్తం అందించారు. గ్రామంలో 27 గిరిజన కుటుంబాలకు అనేక మంది ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అగ్ని బాధితులకు సాయం అందించాలని కోరడంతో దాతలు తమ వంతుగా సాయం అందిస్తున్నారు. లివింగ్ శాక్రిఫైజ్ మినిస్ట్రీస్ క్రిస్టియన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మల్లిపూడి దేవసహాయం వితరణ అందించారు. ఒక్కో కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, పది రకాల నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. సీపీఐ కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ఆధ్వర్యంలో కుటుంబానికి రెండువేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. వేలేరుపాడు తహసీల్దార్ కె.చల్లన్నదొర తన వంతు సాయంగా పురుషులకు, మహిళలకు దుస్తులు, పంపిణీ చేశారు. తిర్లాపురం గ్రామానికి చెందిన పోలిని శ్రీను, వెంకటరామారావు, వీర్రాజు దుస్తులు, వంట సామాగ్రి అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా రామలక్ష్మి, సర్పంచ్‌లు కట్టి ఉదయ్‌కిరణ్, సోడే విజయ, ఎంపీటీసీ కట్టం రత్తమ్మ, ఎస్‌ఐ శ్రీనివాసరావు, మండల వైసీపీ కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, కామినేని వెంకటేశ్వరావు, ఎండీ షౌకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ముసునూరు: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని ముసునూరు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.కుటుంబరావు తెలిపారు. మండలంలోని బలివే తమ్మిలేరు ఇసుక ర్యాంపు నుంచి బుధవారం అనుమతి లేకుండా ట్రాక్టర్లలో ఇసుక లోడ్ చేసి తరలిస్తున్న ముక్కొల్లుపాడుకు చెందిన గంపా సత్యనారాయణ(28), వలసపల్లికి చెందిన చిటిమాద వెంకటేశ్వరరావు(29)లను ట్రాక్టర్లతో సహా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆశ్రం బాధితులకు న్యాయం చేస్తాం

దెందులూరు: ఆశ్రం కళాశాల ఎదుట చిరువ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. బుధవారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో దెందులూరు వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పోకల రాంబాబు, గొరిపర్తి రంగారావు, సత్యనారాయణపురం వైఎస్సార్ సీపీ నాయకులు అయినంపూడి రాము కలిశారు. ఆశ్రం వైద్యశాల ఎదుట చిరువ్యాపారులు షాపులను తొలగించడం ద్వారా అన్ని షాపుల యజమానులు, కుటుంబ సభ్యులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి సమస్యలను విన్నవించామని మీరు జోక్యం చేసుకోవాలని పోకల రాంబాబు ఎంపీనికోరారు. మానవతాదృక్పథంతో సమస్యను పరిష్కరిస్తామన్నారు.

సాక్షి
ఏలూరు

గురువారం । 9 । మార్చి । 2023



శ్రీవారి సేవలో ఆర్టీసీ ఎండీ

ద్వారకాతిరుమల: చినవెంకన్న ఆలయాన్ని బుధవారం ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమల దర్శించారు. ప్రత్యేక పూజలు చేయించారు.



ప్రమాదాలకు నిలయంగా..

పేరుపాలెం బీచ్ ప్రమాదాలకు నిలయంగా మారింది. సముద్ర స్నానం చేస్తూ యువత ప్రమాదాల బారిన పడుతున్నారు.

– 8లో ▸

సొంతింటి కల.. సాకారమైన వేళ

పేదోడి సొంతింటి కల సాకారమైంది. కట్టుకునేందుకు జాగా లేక, ఆర్థిక స్థోమత సరిపోక ఇన్నాళ్లూ అద్దె ఇళ్లలో ఉన్న వారికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు.

8లో



న్యూస్‌రీల్

18 నుంచి ఉగాది ఉత్సవాలు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: పట్టణంలోని బలుసులమ్మవారి ఆలయంలో శుభకృతు–2023 ఉగాది ఉత్సవాలను ఈనెల 18 నుంచి 23వ తేదీ వరకూ నిర్వహించనున్నట్టు ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఉత్సవాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయ కార్యదర్శి చీమలకొండ శ్రీనివాసు, నంద్యాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మహిళాభ్యుదయానికి కృషి



మహిళా పోలీసులకు బహుమతులు అందిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

సాక్షి, భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాతిగా, వారందరి సంరక్షణకు పలు కార్యక్రమాలు చేపట్టిందని జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దిశ పోలీస్‌స్టేషన్లు, దిశ పెట్రోలింగ్, డయల్ 100, డయల్ 112 టోల్‌ఫ్రీ నంబర్లు, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా మహిళల రక్షణకు కృషిచేస్తున్నామన్నారు. మహిళాభ్యుదయం కోసం పోలీస్ శాఖ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. బాధిత మహిళల నుంచి సమాచారం అందుకున్న 10 నిమిషాల వ్యవధిలో రక్షణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. అనంతరం మహిళా పోలీసు అధికారులు, సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉద్యాన వర్సిటీలో వేడుకలు



వీసీతో అధ్యాపకులు, విద్యార్థినులు

తాడేపల్లిగూడెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి డాక్టర్ జానకిరామ్ విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేశారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యలను అధిగమించాలి



మాట్లాడుతున్న భీమవరం డీఎస్పీ శ్రీనాథ్

తాడేపల్లిగూడెం రూరల్: మహిళలు సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కోవాలని భీమవరం డీఎస్పీ బి.శ్రీనాథ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం సాయంత్రం స్థానిక రూరల్ సర్కిల్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలకు కుంగిపోకుండా వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నారు. ఆత్మస్థైర్యంతో ప్రతి మహిళా శక్తివంతంగా తయారు కావాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి ప్రకాష్‌బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నాగమల్లీశ్వరి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సీహెచ్.రమ్య మాట్లాడారు. పట్టణ, రూరల్ సీఐలు నాగరాజు, ఎస్‌వీవీఎస్ మూర్తి, ఏపీపీ శిరిగినీడి విజయకృష్ణ, డాక్టర్ జీఆర్.రెడ్డి, రూరల్, పెంటపాడు ఎస్సైలు వీరభద్రరావు, సత్యనారాయణ, టౌన్ ఎస్సై బి.రాజు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల వేలం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ఎస్‌ఈబీ స్టేషన్‌లో బుధవారం వాహనాల వేలం నిర్వహించారు. అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ జి.అమర్‌బాబు ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ఎస్‌ఈబీ స్టేషన్‌కు సంబంధించి 12 మోటార్‌సైకిళ్లు, పోలవరం ఎస్‌ఈబీ స్టేషన్‌కు సంబంధించి 5 మోటార్‌సైకిళ్లకు వేలం నిర్వహించారు. మొత్తం 17 వాహనాలను పాటదారులు దక్కించుకున్నారని, ఈ వేలం ద్వారా రూ. 2,66,192 ఆదాయం వచ్చినట్లు అమర్‌బాబు తెలిపారు. ఎస్‌ఈబీ అధికారులు పాల్గొన్నారు.

కళాకృతి.. అంతర్జాతీయ ఖ్యాతి

వాడిన పూలతో వండర్స్

- డ్రైఫ్లవర్ టెక్నాలజీలో బంగ్లాదేశ్ మహిళలకు శిక్షణ
- వెంకట్రామన్నగూడెం కేవీకేలో ప్రత్యేక ఏర్పాట్లు
- మాస్టర్ ట్రైనర్లుగా 'పశ్చిమ' మహిళలు



వినాయకుడి ప్రతిమ

వాడిన పూలను వికసింపజేసే డ్రైఫ్లవర్ టెక్నాలజీతో కళాకృతులు సృష్టించడానికి శ్రీకారం చుట్టిన పశ్చిమగోదావరి జిల్లా మహిళలు అనతికాలంలోనే ఇతర దేశాల్లోనూ ప్రాచుర్యం పొందారు. కేవలం 24 నెలల వ్యవధిలో రాష్ట్రంలో మాస్టర్ ట్రైనర్‌లుగా ఖ్యాతి గాంచిన డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో శిక్షణ పొందిన మహిళలు రాష్ట్రంలో ఈ పరిజ్ఞానాన్ని మారుమూల గ్రామాల ప్రజల చెంతకు చేర్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాల్లో వినియోగించే పూలతో అపురూప ఆకృతులను తయారుచేస్తున్న మహిళలు పది మంది బంగ్లాదేశ్ మహిళలకు శిక్షణనిచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు.

తాడేపల్లిగూడెం : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని ఉద్యాన వర్సిటీ పరిధిలోని కేవీకే ఈ శిక్షణకు వేదికయ్యింది. డ్రైఫ్లవర్ టెక్నాలజీ గుబాళింపు దేశ హద్దులు దాటడంపై స్వయం సమృద్ధి సాధించామని మహిళలు సంబరపడుతున్నారు.

వాణిజ్యపు విలువలతో..

వాడిన పూలకు వాణిజ్యపు హంగులు తీసుకురావాలనే సంకల్పంతో డ్రైఫ్లవర్ టెక్నాలజీపై శిక్షణ ప్రారంభించారు. దీంతో వాడిన పూలతో మహిళలు భగవంతుని రూపాలు, కళాకృతులు తీర్చిదిద్దుతున్నారు. వీటిని అందమైన ఫ్రేమ్‌లో బిగించి వాణిజ్య విలువ జోడిస్తున్నారు. ఎండిన ఆకులు, కాయలను వినియోగించి కళాకృతులు, వాల్ హ్యాంగింగ్స్, రోజెట్, తిర్లీటీ, దేవతామూర్తుల చిత్రపటాలను తయారు చేస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్‌లతో ఉద్యాన వర్సిటీ ఆధ్వర్యంలో చీని నిమ్మ పరిశోధన స్థానంలో తిరుపతిలోని నైపుణ్య శిక్షణ కేంద్రంలో 350 మందికి శిక్షణ ఇచ్చారు. టీటీడీతో జరిగిన ఒప్పందం నేపథ్యంలో ఈ కళాకృతులు ప్రముఖులకు ఇచ్చే జ్ఞాపికలుగా మారుతున్నాయి.





వెంకట్రామన్నగూడెంలోని కేవీకేలో డ్రైఫ్లవర్ టెక్నాలజీ శిక్షణలో మహిళలు

శిక్షణలో రాటుదేలి..

కేవీకే పర్యవేక్షణలో పదిలం సత్యవతి, నీలపాల రాజ్యలక్ష్మి, పోతూరి శ్రీలక్ష్మి, మడల వాణి, పదిలం దివ్యజ్యోతి, మరిడి శోభారాణి, నాగిరెడ్డి దుర్గాదేవి, యర్రా లలిత, చాల్వల వీరదుర్గ, తుమ్మల వెంకటలక్ష్మి మాస్టర్ శిక్షకులుగా ఎదిగారు. వీరు రాష్ట్రంలో మహిళలకు డ్రైఫ్లవర్ టెక్నాలజీపై శిక్షణ ఇచ్చారు. అలాగే బంగ్లాదేశ్ మహిళలకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. వేంకటేశ్వరస్వామి నుంచి చిన్ని కృష్ణుని వరకు కళాకృతులను సృష్టించి సీఎం జగన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వంటి వారికి బహుమతులుగా కూడా ఇచ్చారు. మహిళా సాధికారత, స్వయం సమృద్ధికి రాష్ట్రం పర్యవేక్షణలో ఉద్యాన వర్సిటీ ముందుకు సాగడంతో 67 మంది మహిళా ఉద్యోగుల్లో ఏఎస్ పద్మావతమ్మ, సూర్యకుమారి, ఈ.కరుణశ్రీ, సలోమి సునీత వంటి వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు.

తొమ్మిది రోజులపాటు..

బంగ్లాదేశ్‌లోని మహిళలకు అలంకరణ పూలు, విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ అనే అంశంపై కేవీకేలో బుధవారం నుంచి తొమ్మిది రోజుల పాటు శిక్షణ ప్రారంభమైంది. డ్రైఫ్లవర్ టెక్నాలజీ గురించి తెలుసుకున్న బంగ్లాదేశ్ ప్రభుత్వ సౌజన్యంతో ఈ శిక్షణ కోసం పది మందిని మన రాష్ట్రానికి పంపించారు.



రైతు

శిక్షణ ఇచ్చే అవకాశం



మాది నల్లజర్ల మండలం తిమ్మన్నపాలెం. వ్యవసాయ కూలీగా పనిచేసే నాకు కేవీకే ద్వారా అందించిన ఎండు పూలకు వాణిజ్యపు విలువలు అందించే శిక్షణ బాగా దోహదపడింది. బంగ్లాదేశ్ మహిళలకు శిక్షణనిచ్చే అవకాశం రావడం ఆనందంగా ఉంది.

– పదిలం సత్యవతి

మహిళలకు ఆసరాగా..



ఎండు పూలతో కళాకృతులను సృష్టించే కార్యక్రమం ద్వారా మహిళలకు ఆసరా దొరికింది. రాష్ట్రంలో వందల మంది మహిళలతో పాటు బంగ్లాదేశ్ వారికి కూడా శిక్షణ ఇచ్చే అవకాశం కేవీకే ద్వారా వీసీ టి. జానకిరామ్ కృషితో రావడం సంతోషంగా ఉంది.

– ఈ.కరుణశ్రీ, కేవీకే సమన్వయకర్త

మహిళా సాధికారతే లక్ష్యం

రాష్ట్ర హోం మంత్రి వనిత



మాట్లాడుతున్న హోం మంత్రి తానేటి వనిత

కామవరపుకోట: మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు బుధవారం స్థానిక రోమన్ కేథలిక్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం జగన్ మహిళా అభ్యున్నతికి పలు పథకాలు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర కేబినెట్‌లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు సున్నా వడ్డీ, రుణమాఫీ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అలాగే చేయూత, ఈబీసీ నేస్తం వంటి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో మహిళలకు ప్రతి రోజు మహిళా దినోత్సవమే అని అన్నారు. ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా మాట్లాడుతూ మహిళల రక్షలకు దిశ చట్టం, దిశ యాప్‌లను తీసుకువచ్చారన్నారు. రోమన్ కేథలిక్ మిషన్ (ఏలూరు) పీఠాధిపతులు పొలిమేర జయరావు, డిస్ట్రిక్ చైల్డ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్యచక్రవేణి, సీడబ్ల్యూసీ ఛైర్మన్ రెబ్కారాణి, సర్పంచ్ కరిపోతు అనూష తదితరులు పాల్గొన్నారు.

పథకాలు బాగున్నాయి

రాష్ట్రంలో మహిళలకు అమలుచేస్తున్న పథకాలు ఆకట్టుకుంటున్నాయని కెనడాలో స్వచ్ఛంద సేవా సంస్థకు చెందిన ప్రతినిధులు ఫిలోమీనాలిం, మేఘన బాయిడ్ కొనియాడారు. మహిళా దినోత్సవంలో పాల్గొన్న వారు స్థానిక మహిళలను పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు.

దేశాభివృద్ధిలో మహిళలు కీలకం

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, అన్ని రంగాల్లో వీరి భాగస్వామ్యం పెరిగితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ సమావేశపు హాలులో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రతి మహిళా విద్యావంతురాలై అన్ని రంగాల్లో శక్తి సామర్థ్యాలను నిరూపించుకుని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. మహిళలపై లింగ వివక్ష నిర్మూలన కుటుంబ వ్యవస్థ నుంచే ప్రారంభం కావాలని, తల్లిదండ్రుల్లో మార్పు రావాలన్నారు. మహిళా సాధికారత, అభ్యున్నతికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి మాట్లాడుతూ లింగ వివక్ష రూపుమాపితేనే మహిళాభివృద్ధి సాధ్యమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై మహిళలు అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా ఎన్‌సీడీ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ సీహెచ్ మానస మాట్లాడుతూ ఎన్‌సీడీ ప్రాజెక్ట్ ద్వారా బేటీ బచావో నినాదంతో బడి ఈడు బాలికలను తప్పనిసరిగా బడిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే విద్యకు ప్రాధాన్యమివ్వాలన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి, జిల్లా ఎన్‌సీడీ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ సీహెచ్ మానస, బీసీ వెల్ఫేర్ అధికారి నాగరాణి, పోలవరం డీఎస్పీ లతాకుమారి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి తదితరులను కలెక్టర్ సత్కరించారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగినులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. డీఆర్వో ఏవీఎస్ఎస్ మూర్తి, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్, ఎన్‌జీఓ నాయకులు పాల్గొన్నారు.



జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి రాజేశ్వరిని సత్కరిస్తున్న కలెక్టర్

నేటి నుంచి 'పది' ప్రీ ఫైనల్స్

వచ్చేనెల 3 నుంచి పబ్లిక్ పరీక్షలు

పాలకొల్లు సెంట్రల్: పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కాలం మొదలైంది. వచ్చేనెల 3 నుంచి పబ్లిక్ పరీక్షలు జరుగనుండగా.. ప్రీ ఫైనల్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విద్యార్థుల్లో నెలకొన్న సందేహాలు, ఆందోళన, ఒత్తిళ్ల వంటి లోటుపాట్లను సవరించుకునేందుకు ప్రీ ఫైనల్స్ దోహదపడనుంది. అలాగే ఏ విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నాడో తెలుసుకుని మరింత శిక్షణ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రీ ఫైనల్ పరీక్షలు 9వ తేదీ నుంచి 17 వరకు జరుగనున్నాయి. 11, 12, 13 తేదీల్లో రెండో శనివారం, ఆదివారం, సెలవు రోజులు ఉన్నాయి. పరీక్షలను ఆయా రోజుల్లో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు నిర్వహించనున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సుమారు 3 వేల మంది టెన్త్ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.



పాలకొల్లులో పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులు

● హోలీ.. ఆనందాల కేళీ



చిన్నా, పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ డీజే మ్యూజిక్‌తో హోరెత్తించారు. ఆనందం పంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో బుధవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు





తమ్మిలేరుకు మహర్దశ

- జలాశయం మరమ్మతులు ప్రారంభం
- జపాన్ బ్యాంక్ నిధులు రూ.16 కోట్లు
- రూ.13 కోట్లతో టెండర్లు ఖరారు
- కాలువల పటిష్టతకు చర్యలు

చింతలపూడి: రాష్ట్రంలో మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల్లో ఒకటైన తమ్మిలేరు జలాశయం ఎడమ కాలువ మరమ్మతు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ప్రాజెక్టు ఆధునీకరణ నిమిత్తం జపాన్ ఆర్థిక బ్యాంకు నుంచి 2018 జూలైలో రూ.16.91 కోట్ల రుణం మంజూరైనా టెండర్ల ప్రక్రియ ఆలస్యమైంది. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఎకరాకూ నీరందించాలని సంకల్పించిన జగన్ సర్కారు తమ్మిలేరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రాజెక్టు పంటల కాలువల మరమ్మతుల కోసం రూ.13 కోట్లకు టెండర్లు ఖరారయ్యాయి. దీంతో ఎడమ కాలువ మరమ్మతులను అధికారులు ప్రారంభించారు. ప్రాజెక్టు పరిధిలోని కుడి, ఎడమ కాలువలతో పాటు మంకొల్లు కాలువకు సంబంధించి 70 కిలోమీటర్ల మేర 765 పనులను అధికారులు గుర్తించారు. వాటిలో అవసరమైన పనులను తొలుత ప్రారంభించారు. పంట కాలువల్లో పూడిక తీతతో పాటు స్లూయిస్‌ల మరమ్మతులు, అవసరమైన చోట కాలువల గేట్ల పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నారు. దీంతోపాటు జలాశయం ప్రధాన కట్టను కూడా రూ.కోటితో మరమ్మతులు చేపట్టనున్నట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ప్రాంతంలో ఇన్‌స్పెక్షన్ గది, జనరేటర్ గది నిర్మాణాలు కూడా చేపట్టనున్నారు.

తమ్మిలేరు ప్రస్థానం

ఏలూరును వరద ముంపు నుంచి రక్షించడానికి 1962లో రూ.2.70 కోట్లతో చింతలపూడి మండలం యర్రంపల్లి సమీపంలో నాగిరెడ్డిగూడెం వద్ద జలాశయాన్ని, కృష్ణా జిల్లా మంకొల్లు గ్రామం వద్ద గోనెల వాగు స్టోరేజ్ ట్యాంక్‌ను నిర్మించేలా తమ్మిలేరు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. 1974లో నిర్మాణ వ్యయాన్ని రూ.5.11 కోట్లకు పెంచారు. అయితే ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి మొత్తం రూ.7.55 కోట్లు ఖర్చయ్యింది. రిజర్వాయర్ ఎగువ భాగంలో 20,230 ఎకరాలు, దిగువ భాగంలో ఏలూరు వెళ్లే ఇరుపక్కలా 15 ఏటి కాలువల ద్వారా 14,200 ఎకరాలు సాగవుతున్నాయి. ఏలూరు జిల్లాలోని తలార్లపల్లి, యర్రంపల్లి, యడవల్లి, కళ్యాణంపాడు, తువ్వచెలక రాయుడుపాలెం గ్రామాలకు చెందిన 475 ఎకరాల పల్లం భూములకు, 3,769 ఎకరాల మెరక భూములకు సాగునీరు సరఫరా అవుతోంది. అలాగే పోలవరం, చాట్రాయి, తుమ్మగూడెం, మంకొల్లు, సోమవరం గ్రామాల్లో 1,855 ఎకరాల పల్లం భూములకు, 3,070 ఎకరాల మెరక భూములకు కూడా సాగునీరు అందిస్తున్నారు. 40 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో శాశ్వత మరమ్మతులు చేపట్టనుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చింతలపూడి మండలంలోని నాగిరెడ్డిగూడెం సమీపంలో తమ్మిలేరు జలాశయం మరమ్మతుల్లో భాగంగా చేపట్టిన కాంక్రీట్ పనులు

ముమ్మరంగా చేపడతాం



తమ్మిలేరు పంట కాలువల మరమ్మతులు ప్రారంభించాం. వేసవిలో ముమ్మరంగా పనులు చేపట్టి కాలువలను పటిష్ట పరచడానికి చర్యలు తీసుకున్నాం. జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలించి సూచనలు ఇస్తున్నారు. పనుల పురోగతిలో రైతుల సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటాం.

– బి.శ్రీనివాసరావు, డీఈ, తమ్మిలేరు ప్రాజెక్ట్



తమ్మిలేరు ప్రాజెక్టు ప్రధాన గేట్లు

క్లుప్తంగా

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు



కవిటంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహాలు

పోడూరు: కవిటం శెట్టిబలిజ వీధిలో నూతనంగా పునర్నిర్మించిన శ్రీ పట్టాభిరామాలయంలో బుధవారం విగ్రహప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో విఘ్నేశ్వరుడు, సీతారామలక్ష్మణులు, భరతుడు, శతృఘ్న, ఆంజనేయ స్వామి విగ్రహాలు ప్రతిష్ఠించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు విగ్రహప్రతిష్టాపనోత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయప్రాంగణంలో పుణ్యాహవచనం, గోపూజ, మండప పూజలు, దేవతాజపములు నిర్వహించారు.

పెనుగొండలో..

పెనుగొండ: జవ్వాదివారి వీధిలోని పునర్నిర్మించిన కోదండ రామాలయంలో పాలరాతి విగ్రహాల పునః ప్రతిష్ఠ పండుగలా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం వద్ద డీసీసీబీ డైరక్టరు కూనపరెడ్డి లక్ష్మయ్య నాయుడు(నానాజీ) పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు(రమణబాబు) శిష్య బృందం ఆధ్వర్యంలో గాజుల బులి పుల్లారావు, వెంకటలక్ష్మీ దంపతులు, గాజుల సూర్యారావుఅను, గాజుల భరత్ కుమార్ దుర్గాభవాని తదితర దంపతులతో విగ్రహ ప్రతిష్ఠాపన కనుల పండువగా నిర్వహించారు.

సొంతింటి కల.. సాకారమైన వేళ









పేదోడి సొంతింటి కల సాకారమైంది. కట్టుకునేందుకు జాగా లేక, ఆర్థిక స్తోమత సరిపోక ఇన్నాళ్లూ అద్దె ఇళ్లలో ఉన్న వారికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు. జగనన్న కాలనీలు ఏర్పాటుచేసి స్థలం ఇవ్వడంతో పాటు ఇల్లు కట్టుకునేందుకు ఆర్థికంగా చేయూతనందించారు. ఆకివీడు మండలంలోని కుప్పనపూడి శివారు తాళ్లకోడులోని 74 ఎకరాల్ని పేదల కోసం కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. కాలనీలో 3,400 మందికి సెంటు చొప్పున పంపిణీ చేశారు. సెంటు భూమిలో అద్భుతంగా ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్నారు. ఇప్పటికే 1700 మంది ఇళ్ల నిర్మాణం ప్రారంభించగా ఇప్పటికే 400కు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. మరో వెయ్యి ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. -ఆకివీడు



వైభవంగా సత్యదేవుని కల్యాణం



సత్యదేవుని కల్యాణ వేడుకలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తదితరులు

తాడేపల్లిగూడెం అర్బన్: అన్నవరం రమాసత్యనారాయణ స్వామి (శ్రీసత్యదేవుడు) వారి శాంతి కల్యాణం బలుసులమ్మ అమ్మవారి కల్యాణ మండపంలో బుధవారం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నవరం దేవస్థానం నుంచి వచ్చిన వేదపండితులు, అర్చకులు స్వామివారికి శాస్త్రోక్తంగా కల్యాణం చేశారు. కల్యాణం ప్రారంభంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణ పరిసర ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరూ ఆనందంగా ఉండాలనే తలంపుతేనే సత్యదేవుని కల్యాణాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేవస్థానం వేదపండితులు శివరామశర్మ, పురుషోత్తమ శర్మ అర్చకులు ఇంద్రగంటి సుధీర్, పవన్‌లు సత్యదేవుని వేదమంత్రాలతో కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణ కార్యక్రమాలను దేవస్థానం ఈఓ దామెర కృష్ణారావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సీతారామయ్యలు పర్యవేక్షించారు. బలుసులమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నంద్యాల కృష్ణమూర్తి, ఎంఎల్‌సీ అభ్యర్థి వంకా రవీంద్రనాథ్, బలుసులమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టు అంజిబాబు, వట్టిపోలు రాము, వెలనాటి సత్తిబాబు, రాజా త్రినాథ్, గుండుబోగుల నాగు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమం



పెనుగొండ: మండలంలోని సిద్ధాంతంలో గడపగడపకు మన ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందించిన సంక్షేమాన్ని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



మొదినేపల్లి రూరల్: మండలంలోని బొమ్మినంపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

జగన్‌తోనే సామాజిక న్యాయం

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



ఎంపీటీసీ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తాడేపల్లిగూడెం అర్బన్ : సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా సాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో సమావేశాన్ని నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు గుర్తింపు తెచ్చిన వైఎస్సార్‌సీపీని ప్రజలందరూ ఆదరిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోను వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు అవసరమైన సంక్షేమాన్ని అందించి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు మించి సంక్షేమాన్ని అందించారని, చిరకాల ముఖ్యమంత్రిగా జగనే కావాలని ప్రజలు కోరుకునే విధంగా పాలన చేస్తున్నారన్నారు. కొన్ని రోజుల్లో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో స్థానిక సంస్థలకు సంబంధించి వైఎస్సార్‌సిపికి 900 ఓట్లు ఉన్నాయన్నారు. కనీసం 300 ఓట్లు లేని తెదేపా జనసేన పార్టీలు తమ తరపున అభ్యర్థులను ఏర్పాటు చేయడం ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం పర్చడానికేనని తెలిపారు. అనంతరం వంకా, కవురు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర సభ్యుడు చెల్లు ఆనందరావు, ఎంపీపీలు దాసరి హైమావతి, పొనుకుమాటి శేషులత, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా పేరుపాలెం బీచ్



బీచ్‌లో సందడి చేస్తున్న సందర్శకులు(ఫైల్)

మొగల్తూరు: పేరుపాలెం బీచ్ ప్రమాదాలకు నిలయంగా మారింది. సముద్ర స్నానం చేస్తూ గల్లంతవుతున్న వారు కొందరైతే ,ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నవారు మరికొందరు. సముద్ర స్నానానికి అనువుగా లేకపోయినా ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న అలలను చూసి ఉత్సాహంతో వాటికి ఎదురెళ్ళి మృత్యువాత పడుతున్నారు.

8 ఏళ్లలో 32 మంది

గత ఎనిమిదేళ్ల లెక్కలను తీసుకుంటే సుమారు 32 మంది మృత్యువాత పడ్డారు. 2015లో ఆరుగురు, 2016లో ఇద్దరు, 2017లో ముగ్గురు, 2018లో ఎనిమిది మంది, 2019లో ఐదుగురు, 2021లో నలుగురు, 2022లో ఇద్దరు, 2023లో ఇంతవరకూ ఇద్దరు మృతిచెందారు.

19 కిలోమీటర్ల తీర ప్రాంతం

నరసాపురం నియోజకవర్గంలో సుమారు 19 కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది. నరసాపురం మండలంలో లేని విధంగా మొగల్తూరు మండంలోని పేరుపాలెం , కేపీపాలెం తీరప్రాంతంలో కొబ్బరి, సరుగుడు తోటలతో పాటు ఆలయాలు వెలిశాయి. దీంతో సందర్శకులు రాక మొదలు కావడంతో క్రమేణా బీచ్‌లుగా మారాయి. మూడు దశాబ్దాలు క్రితం కేపీపాలెం తీరంలో మొట్టమొదటగా వేలాంకణీ మాత ఆలయాన్ని నిర్మించారు. అనంతరం సముద్రంలో కొట్టుకు వచ్చిన వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో తీర ప్రాంతాలు గుర్తింపునకు నోచుకున్నాయి. అంతేకాక ప్రతీ ఏటా మేలో నాలుగు రోజులు పాటు వేళాంకణి మాత ఉత్సవాలు, కార్తీక మాసంలో వెంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తారు. దీంతో తీరంలో సౌకర్యాలు లేకపోయినా, సముద్ర స్నానానికి అనువుగా లేకపోయినా సందర్శకులు తరలి వస్తుంటారు. కార్తీక మాసంలో నెలరోజులు పాటు వేలాది మంది పర్యాటకులు సముద్ర స్నానం చేసి ఆలయాలను దర్శించుకుని తీరంలోని కొబ్బరి, సరుగుడు చెట్ల మధ్య వన భోజనాలు చేస్తుంటారు. ప్రతీ ఏటా వేలాది మంది భక్తులు వస్తున్నా సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి.

సముద్ర స్నానానికి అనువు కాదు

సముద్రంలోకి దిగిన వారికి కాలు అడుగు భాగంలో గొయ్యిలాగా ఏర్పడుతుంది. మద్యం సేవించి స్నానాలకు దిగడంతో అలలు వచ్చిన సమయంలో బ్యాలెన్స్ చేసుకోలేక పడిపోయి గల్లంతవుతున్నారు. ఆ ప్రాంతంలో కార్తీకమాసం మినహా మామూలు రోజుల్లో బందోబస్తు ఉండదు. కార్తీకమాసంలో రెవెన్యూ, పోలీస్ అధికారులు గజ ఈతగాళ్ళను, పోలీసులను నియమించి సముద్రం లోపలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారు. మామూలు రోజుల్లో అడ్డూ అదుపు లేకపోవడంతో రెట్టించిన ఉత్సాహంతో ముందుకు పోయి ప్రాణాల మీదరకు తెచ్చుకుంటున్నారు. బీచ్‌లో కంట్రోల్ రూమ్ ఉన్నా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో అదుపు చేసే వారు లేక యువత తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నాం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సిబ్బందిని అందుబాటులో ఉంచుతాం. మద్యం మత్తులో సముద్ర స్నానానికి దిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇకపై సిబ్బందిని ఏర్పాటు చేసి తగు రక్షణ చర్యలు తీసుకుంటాం. సముద్రంలో స్నానానికి దిగినప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలి. గత సంఘటనల నేపథ్యంలో పర్యవేక్షణ లేకుండా సముద్ర స్నానానికి దిగవద్దు.

ఎం.వీరబాబు, ఎస్‌ఐ, మొగల్తూరు

వీరంపాలెం క్షేత్రాన్ని దర్శించిన అనంతశ్రీరామ్



వీరంపాలెం శ్రీబాలాత్రిపుర సుందరీ అమ్మవారిని దర్శించుకుంటున్న అనంతశ్రీరామ్

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని వీరంపాలెం శ్రీబాలాత్రిపుర సుందరీ పీఠాన్ని బుధవారం గేయ రచయిత చేగొండి అనంత శ్రీరామ్, పారిశ్రామికవేత్త గారపాటి తపన చౌదరి దర్శించుకున్నారు. తొలుత వారికి ఆలయ వ్యవస్థాపకులు గరిమెళ్ల వెంకటరమణ శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలాత్రిపుర సుందరీ అమ్మవారికి పూజలు జరిపించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, శాలువా కప్పి, అనంతశ్రీరామ్, తపన చౌదరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.